విషయము నెం. 214 ఆర్.సి.నెం.668/68/ఎఫ్4

విషయము:- భూ అధిగ్రహణము - వుడా - సర్వే నంబర్లు 14/3, 14/12 మరియు 13/1 రేశపువానిపాలెం - స్థలము రెగ్యులరైజు చేయుట గూర్చి - భూ అదిగ్రహణము విడుదల చేయుట గూర్చి.

...

సర్వే నంబరు 14 రేశపువానిపాలెం నందు డా.జి. వెంకటేశ్వరరావు మరియు డా.జి. లలిత గార్ల నర్సింగుహోము ఆమోదించిన రీతి వలె, ఈ క్రింది నుదహరించిన వారు తమ యొక్క స్థలములను సర్వే నెం.14 మరియు 13, రేశపువానిపాలెం నందు రెగ్యులరైజు చేయు నిమిత్తము వుడాకు ధరఖాస్తు చేసిరి.

| క్రమ సంఖ్య | సభ్యుల పేర్లు | సర్వే నెంబరు |
|---|---|---|
| 1. | శ్రీ టి. మోహనరావు | 14/3 రేశపువాని పాలెం. |
| 2. | శ్రీ ఇ.ఎ.ఆర్.ఎమ్.రెడ్డి | 14/12 -డిటో- |
| 3. | శ్రీమతి బి. కృష్ణవేణి | 13/11 -డిటో- |

ప్రస్తుతం ఉడా భూ అధిగ్రహణము రేశపువానిపాలెం నందు ఈ క్రింది విధముగా యున్నది.

గతములోనున్నటువంటి టౌను ప్లానింగు ట్రస్టు సర్వే నెంబరు 14,16,17,18 మరియు 40 నంబర్లలో మొత్తము ఎ.29.25 సెంట్లు భూ అదిగ్రహణము నకు 1968వ సంవత్సరములో ప్రతిపాదించారు. డ్రాఫ్ట్ నోటిఫికేషను ప్రతిపాదనలు 1968లో ప్రభుత్వము చే ఎ.25.28 సెంట్లు ఆమోదించుట జరిగినది. పైన పేర్కొన్న అదిగ్రహణములో కొన్ని భూములను మినహాయించుట జరిగినది. అవి ఏవనగా:

1) కోవెల స్థలము.
2) స్మశాన వాటిక.
3) కట్టడములతో కూడినటువంటి ఏరియా.

ఈ మినహాయింపులు 1970 మరియు 1979 సంవత్సరములలో జరిగెను. పై మినహాయింపులు తీసివేయగా, ప్రస్తుతం వుడా భూ అదిగ్రహణము క్రింద ఈ సర్వే నెంబర్లు రేశపువానిపాలెం గ్రామం నందున్నవి.

సర్వే నెంబరు 14/పి .. ఎ.3.16 సెంట్లు.
సర్వే నెంబరు 16/1 ... ఎ.3.64 సెంట్లు.

5 వుడా భూ అదిగ్రహణ అధికారి 1984 వ సంవత్సరములో సర్వే నంబరు 16/1 కి ఎవార్డు పాస్ చేసి యున్నారు. 14/పి భూములు సంబంధించిన ఎవార్డు కోర్టు లిటిగేషను మూలముగా ఆపు చేయడమైనది. ప్రస్తుతం ఈ కోర్టు లిటిగేషను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో రిట్ ఎపీల్ నం. 348/88 లో వుడా వారిచే హైకోర్టులో దాఖలు చేయబడినది. గతంలో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు రిట్‌పిటిషను నంబరు 5509/81, తీర్పులో సెక్షను 4(1) నోటిఫికేషను పై భూములకు సంబంధించి రద్దు పర్చడమైనది. దరిమిలా వుడా వారు డివిజను బెంచికి అపీలు చేసి యున్నారు. ప్రస్తుతం అప్పీలు హైకోర్టులో పెండింగులో యున్నది.

ప్రస్తుతం సర్వే నంబర్లు 14, 13 రేశపువానిపాలెం నందు పూర్తి కట్టడములతో నిండి యున్నది, మరియు విశాఖపట్నం నగరపాలక సంస్థవారు రోడ్లు మరియు కనీస సదుపాయములు ఈ సర్వే నంబర్లు గల భూముల యందు కలుగజేసిరి.

ఈ స్థలములు పూర్తి కట్టడములతో నిండి యుండుట వలన, డా.జి.వెంకటేశ్వరరావు మరియు డా. జి. లలిత గార్ల నర్సింగు హోమును రేశపువానిపాలెం గ్రామము నందు వుడా రిజల్యూషను నంబరు 105, తే.17-6-[illegible]2 నందు ఆమోదించిరి.

మొదటి రెండు ధరఖాస్తుదారులు ప్రపోజలుకు నర్సింగు హోముకు దగ్గరలో ఒకే సర్వే నంబరు నందు గలవు. మరియు మూడవ ధరఖాస్తుదారుడు 13/1 ఈశపువానిపాలెం గ్రామము వుడా భూ అధిగ్రహణము నందు కలిగి యుండలేదు.

పై నుదహరించిన కారణముల దృష్ట్యా పై అర్జీలను వుడా బోర్డు వారి దృష్టికి తెస్తూ, భూ అధిగ్రహణము నుండి మినహాయిస్తూ, పై ముగ్గురి ధరఖాస్తుదారులు ప్లానులకు ఆమోదించుటకు వుడా బోర్డు వారి ముందుంచడమైనది.

214 ఆమోదించడమైనది.